ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003

ఉదయం ★ ★

Regd: A-394

ఆంధ్ర భూమి చందా రేట్లు

| | పోస్టుద్వారా | స్థానికంగా |
|---|---|---|
| సంవత్సరానికి | రు. 28-00 | రు. 23-00 |
| అర్ధ సంవత్సరానికి | రు. 15-00 | రు. 12-00 |
| మూడు నెలలకు | రు. 8-00 | రు. 6-00 |
| నెలకు | రు. 2-85 | రు. 2-25 |

# ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| క్యాజుయల్ 99 అం॥ వరకు | | |
| కంట్రాక్టు | కాలం అం॥ 15 | 4-00 |
| 100 అం 12 నెలలు | „ | 3-00 |
| కంపెనీలు. టెండరు. కోర్టు నోటీసులు | „ | 6-00 |
| కంపెనీ అధ్యక్షోపన్యాసాలు | „ | 4-00 |

సంపుటి: 2 సంచిక: 43 ★ సికిందరాబాద్, 15-11-1961 బుధవారం ★ 4 పేజీలు: 7 నయాపైసలు

# ప్రకృతి వైపరీత్యాల నుంచి రైతు రక్షణకు పంటల భీమా పథకం

## అన్ని రాష్ట్రాలు చట్టాలు చేయాలని శ్రీ సంజీవరెడ్డి సలహా

### ఇబ్రహీంపట్టణం రాజకీయ మహాసభలో కాంగ్రెస్ అధ్యక్షుని ప్రసంగం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 14

అతివృష్టి, అనావృష్టివల్ల కలుగుతున్న ఋణగ్రస్తతనుంచి రైతుకు విముక్తి కలిగించేందుకు వెంటనే పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవాళ గుణగర్‌లో జరిగిన ఇబ్రాహీం పట్టణ తాలూకా రాజకీయ మహాసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

పట్టణాలలో వ్యవసాయేతర ఆదాయాలపై ఎక్కువ పన్నులు వేయడం, ఆర్థిక విషమోన్నతులను తగ్గించాలని కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు.

పబ్లిక్ వర్క్స్ మంత్రి అల్లూరి సత్యనారాయణరాజు సభకు అధ్యక్షత వహించారు.

సంజీవరెడ్డిగారు తమ ప్రసంగంలో ఇలా అన్నారు:

గత రెండేళ్లలో చాలా అనుభవాలు కలిగాయి. చాలా ప్రాంతాలు చూశాను కాని ఎక్కడికి వెళ్లినా, ఆంధ్ర దేశం, నా ప్రజలు, నా రైతులు నా గురించి చూడాలన్న తలంపు కలుగుతూనే ఉంది. అందుకే ఈ వర్కుటన.

గత ఎన్నికలలో ఆశీర్వదించి ఓట్లు వేసినందుకుగాను అవకాశం లభించింది. అందరికీ జీవితంలో అవకాశం అత్యావశ్యకం కాకపోయినా ఉంటుంది కోరుకుంటే వస్తేనే కలుగుతుంది. ఈ అవకాశం అయితే కొందరు దొరికిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారు. మరికొందరు దుర్వినియోగం చేస్తారు రైతులుగా ఉన్నవారు ఈనాడు మంత్రులుగా ఉన్నారు

ఒకొక్కప్పుడు ఒకొక్క వ్యక్తి దేదీప్యమానంగా వెలిగిపోతాడు కాని దొరికిన అవకాశం సద్వినియోగం చేస్తే, దైవవరమే కూడా లభిస్తుందంటారు. ధన్వంతరి లక్ష్మీ నరసయ్యగారు కానీ సద్భుతంగా మంచి పనులు చేసుకున్నారు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ పార్టీకి కార్యదర్శిగా వారిని నేనుకున్నాను. ఇప్పుడూ కార్యదర్శిగా ఉన్నారు. జిల్లా పరిషత్తుకు అధ్యక్షుడుకూడా అయినారు. కొన్ని సందర్భాలకు కూడా ప్రాముఖ్యత వస్తూ ఉంటుంది. ఇప్పుడు నాగార్జునసాగర నిర్మాణం అవుతున్న ప్రాంతంలో మళ్లీ గెలుచుకుని సంవత్సరాల క్రితం తూర్పుగోదావరి రాష్ట్రంలో ఎలాగైతే ఉన్నారు. 10 కూడా అయిందుకుందేదేకాదు తమరు అక్షతలు తీయాలని ఏమిటో మీకు తెలుసు. రెండువేల సంవత్సరాల క్రితం, ప్రపంచంలో ఇతర దేశాల్లో వనప్రాయంగా మానవులు జీవిస్తున్న కాలంలో నాగార్జున సాగరం ప్రాంతపు ప్రాంతంలో బ్రహ్మాండమైన ఉజ్జ్వలమైన నాగరికత, వెలసిల్లింది. ఇప్పుడు మళ్లీ అటువంటి మహోన్నతదశ ఆ ప్రాంతానికి లభిస్తున్నది దైవమాయ ఇది వ్యక్తులవయం అంటేనా. వినయమే తీసుకోండి. పాదారణ రైతు కుటుంబంలో జన్మించిన నేను ముఖ్యమంత్రిగా కాంగ్రెసు అధ్యక్షుడుగా మీకు సేవచేయ గలిగే అవకాశం లభించింది.

దేశంలో స్వాతంత్ర్యాన్ని కాపాడుకొని స్వాతంత్ర్యంవల్ల లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే, మన పూర్వ వైభవాన్ని దేశం తిరిగి పొందుతుంది.

దేశంలో పేరుకొన్నతొలగించాలనేదైక దీక్షతో మన అమంగు నాయకుడు నెహ్రూ కృషి చేస్తున్నారు. కాని ఉత్పత్తి హెచ్చిన వ్యయమే పేదరికం పోతుంది. కాని తగిన వినతి లేనిదే రైతులు ఉత్పత్తి హెచ్చించలేరు. పట్టణాలలో కూలీలుగా ఉన్న వారికి సౌకర్యాలు రైతులకు లేవు కనుక వారు పస్తే రైతు ఋణగ్రస్తుడై పోతాడు. ఈ పరిస్థితిని మార్చాలి మన రైతుల మంతా మేల్కొంటే కాంగ్రెసును బలపరిస్తే కాంగ్రెసును మన వనవగా మార్చుకుంటే ఇప్పటి దుస్థితి మారుతుంది. కాంగ్రెసు ఈ విషయాన్ని గుర్తించింది రైతును విస్మరించి కాంగ్రెసు బ్రతకలేదు.

పంటలకు భీమా పథకం ప్రవేశపెట్టాలి. పంటలలో కొన్ని కొన్ని గ్రామాలలో ప్రవేశ పెట్టారు. ఇతర రాష్ట్రాలలో కూడా ప్రవేశ పెట్టాలి. అందుకు మీరంతా అండగా చేయాలి

మన రాష్ట్రంలో కూడా ఆలోచన చేశారు నేను ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు తిమ్మారెడ్డిగారు వ్యవసాయ మంత్రిగా ఉన్న రోజులో ఆలోచన చేయాలని చెప్పాను కాని నా ముఖ్య మంత్రి పదవి అంతటితో పోయింది.

కాంగ్రెసు రైతుల భూమిని గుంజుకోదు.

(మిగత 3 వ పేజీలో)

### కాగితం ఇళ్లు

న్యూయార్కు, నవంబరు 14

ఇటీవల న్యూయార్కులో విలాంగ్ పెండ్ మీద కాగితాలతో నిర్మించబడ్డ ఐదు గదుల ఇల్లు ఐదు వారాలపాటు గాలివానలను ఎదుర్కొని మనగలిగింది దీనిని న్యూయార్కులోని ఇళ్ల నిర్మాణ సంస్థవారు నిర్మించారు.

ఈ ఇంటి కప్పు గోడలు, నేల, స్తంభాలు అన్నీ కాగితంవే. ఇవి కాయ్యతో నిర్మించిన వాటంత దృఢంగా ఉంటాయి.

## నడుస్తున్న రైలులో నిలువు దోపిడీ: పెట్టెలోనుంచి త్రోసివేత

జలంధర్, నవంబరు 14

మొదటి తరగతి పెట్టెలో ప్రయాణం చేస్తున్న ఒక వర్తకుని వద్ద ఉన్న సొమ్ము, నగలు దోచుకుని గడియారాన్ని సైతం దోచుకొని ఆయనను రైలులోనుంచి క్రిందికి త్రోసివేసిన సంఘటన ఒకటి ఇక్కడికి సమీపాన జరిగింది.

ఈ జలంధర్ అమృత్‌సర్ సెక్షనులో జిల్లాలో, హామీరా రైల్వే స్టేషన్ సమీపాన ఈ సంఘటన జరిగింది

[illegible] మంగళ ఒక మనిషి క్రింద [illegible] చూచిన రైల్వే పోలీసులు [illegible] రైల్వే అధికారులు [illegible] జలంధర్ స్టేషన్‌లో పోలీసు అధికారులకు తెలియపరచారు. ఆ మనిషి కాళ్లకు ఇలా [illegible] గాయాలు తగిలినవి చికిత్స నిమిత్తం ఆయనను సివిల్ ఆస్పత్రిలో చేర్చినారు

పోలీసులు ఈ సందర్భంలో రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఒక హోటల్లో ఒకనిని అరెస్టు చేశారు. (ఏ టి ఐ)

## ఉత్తర కాటాంకాపై షోంబే అధికారానికి స్వస్తి

### కాంగో ప్రభుత్వంపట్ల విధేయత కల స్థానిక పాలనావ్యవస్థ ఏర్పాటు

లియోపాల్డ్‌విల్, నవంబర్ 14

కటాంగాలో సుమారు సగం భాగంవరకు ఉన్న ఉత్తర కటాంగా అంతా షోంబే పాలనసుండి విడిపోయి కేంద్ర ప్రభుత్వానికి అనుకూలమైన స్థానిక పాలనవ్యవస్థను నెలకొల్పుకున్నది.

ఈ ఉపాల్సా రాష్ట్ర రాజధాని అయ్యూరు ఇటుంగా ప్రావిన్సర్ గత వారాంతంలో అల్బర్ట్‌విల్‌లో తమ అధికారాయ అమలుకలుసుకొన్నవారు ఆ ఇనకు అక్కడ మనమైన స్వాగతం లభించింది. బాలుబా కాటయిన జననాయకుడు స్థానిక శ్వేతజాతి వారిని వేధించ నారంభించటంతో ఇక్కడ ఉన్న సుమారు 250 మంది శ్వేతజాతివారు పిల్లలు పొరుగుదేశాలకు పారిపోయారు

అల్బర్ట్‌విల్‌లోను, మనోనోలోను సాయుధ దళాలు ఆయుధ పన్నవేసిసాధక పాలన వ్యవస్థ పరిపాలనను అంగీకరించినవి కాని ఈ ముక్తి పాంతాలకు మనోనో సమీపంలో ఉన్న కాగోలోని రెండువేల మంది సాయుధ సైనికులవల్ల ప్రమాదం లేకపోలేదు అయితే ఆయుధాలు మనోనోపై దాడి జరపకుండా ఐక్యరాజ్యసమితి తన పేలను మధ్యలో ప్రవేశపెట్టింది

ఇది ఇలా ఉండగా లియోపాల్డ్‌విల్‌లోని బ్రిటిష్‌రాయబారి రిచర్డ్ ఎలిజిలిన్ విల్‌లో షోంబేతో రెండుగంటలపాటు చర్చలు జరిపారు కేంద్ర ప్రభుత్వ ప్రధాని విలియ్ అధికారాలతో చర్చలను ప్రారంభించ వలసినదిగా ఆయన కోరినట్లు తెలుస్తున్నది.

నిన్నరాత్రి లియోపాల్డ్‌విల్‌లో ప్రధాని అధికారాలు ఐక్యరాజ్య సమితిని అనేక చర్యలు గైకొనవలసినదిగా కోరుతూ తీవ్రమైన ఎదురాలంతో రేడియోలో ఒక ప్రసంగం చేశారు.

తనకు సంపూర్ణ సహాయం చేయాలని షోంబే కిరాయి సైనికులు ఉపయోగిస్తున్న ఏ మాన స్థావరాలన్నిటినీ వెంటనే కూలచుకోవాలని షోంబే సేనల కూలికి ను. ఆయనకు ఆయుధాల సరఫరాను నిలిపివేయాలని కోరటమేకాక. సమితి నిర్బంధంలో ఉన్న కిరాయి సైనికులను దరికి తగు శిక్షలు విధించటాని గాను తమ ప్రభుత్వానికి అప్పగించాలని అధికారులు కోరారు

ఆయుధ సరఫరాను నిషేధిస్తున్న సమితి ఉత్తర్వును కేంద్ర ప్రభుత్వం పాటిస్తుండగానే షోంబే సమితి సేనల సమక్షంలోనే ఆయుధాలను భారీ యెత్తున సేకరిస్తున్నారని అధికారులు అరోపించారు.

ఏకకాలం సైనికచర్య రైకొనటానికి కేంద్ర సైన్యపు సేనల సైన్యాన్ని పెంపొందించటానికి అధికారులు ఈ ప్రకటన చేశారని వరిశీలకు భావిస్తున్నారు. (ఏ టి ఐ)

## హెడ్ కానిస్టేబులును చంపిన పెద్దపులి

### పోలీసు జట్టుచే కాల్చివేత

బహరాయిచ్, నవంబరు 14

మనుషులను తినడానికి అలవాటుపడిన ఒక పెద్దపులి ఒక హెడ్ కానిస్టేబులును చంపి, మరో పోలీసును తీవ్రంగా గాయపరచింది. ఇద్దరు అనుభవజ్ఞులైన వేటగాళ్లతో ఒక పోలీసు జట్టు ఆ పులిని మొన్న కాల్చి చంపారు.

నవంబరు 11న ఒక గ్రామస్థుడ్ని ఈ పులి చంపేసింది.

## పరీక్షా ఫలితాలు

ఉస్మానియా యూనివర్శిటీ వారు గత అక్టోబర్‌లో నిర్వహించిన ఎమ్. బి. బి. ఎస్., బి. డి. ఎస్., డి. జి. ఓ., డి. సి. హెచ్., డి. సి. పి., డి. ఓ., డి. ఎల్. ఓ. డి. ఎ. పరీక్షల ఫలితాలు మూడవ పేజీలో ప్రచురింపబడినవి.

ఎల్. ఎల్. బి. పరీక్షా ఫలితాలు 16వ తేదీ గురువారం "ఆంధ్రభూమి"లో ప్రచురింపబడతాయి.

అమెరికా అధ్యక్షుని అధికార నివాసం వైట్ హౌస్ ప్రాంగణంలో ప్రధాని నెహ్రూ కెన్నెడీ విహరించినప్పటి దృశ్యం

## బాలలపై సినిమాల దుష్ప్రభావం

### ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవ సభలో రాష్ట్ర గవర్నర్ శ్రీ సచార్ అభిభాషణ

హైద్రాబాద్, నవంబర్ 14

నగరంలో వివిధ పాఠశాలలకు చెందిన ఐదువేలమంది బాలలు నేడిక్కడ ప్రధాని నెహ్రూ జన్మ దినోత్సవం సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో సామూహిక వ్యాయామ ప్రదర్శనలు జరిపారు.

గవర్నర్ భీమసేన్ సచార్ గౌరవ వందనం స్వీకరించారు.

భారత సేవా సమితి సంస్థ ఆంధ్ర ప్రదేశ్ శాఖ ఈ విన్యాసాలను నిర్వహించినది.

ఉత్తమ వ్యాయామ ప్రదర్శనలకు, కవాతులో ఉత్తమ విన్యాసాలకు బహుమతులను ప్రదానం చేశారు.

ఘోషామహల్ స్టేడియంలో జరిగిన బాలల సామూహిక వ్యాయామ ప్రదర్శనలను పెక్కుమంది ప్రజలు తిలకించారు.

బాలలు అనుసరించటానికి తగినట్టు ఆదర్శప్రాయమైన నడవడిని, విజయాలను ప్రదర్శించవలసిందని తలిదండ్రులకు రాష్ట్ర గవర్నర్ ఉద్బోధించారు.

దేశ ప్రగతి అవరోధంగా పరిణమించిన నంకుచిత ధోరణుల బారి నుంచి నవ తరాన్ని కాపాడటం అవసరం అని ఆయన అన్నారు.

నవతరంపై అధునిక సినిమాల దుష్ప్రభావాన్ని గురించి ఆయన ప్రస్తావించారు.

### నగరంలో వివిధ సంస్థలలో కార్యక్రమాలు

ధర్మవంత్ హైస్కూలులో

ధర్మవంత్ హిందీ హైస్కూలులో నిర్వాహకులు ఉపాధ్యాయులు నేడు బాలల దినోత్సవం జరిపారు పెక్కు మంది విద్యార్థులు యీ ఉత్సవ ప్రాధాన్యతపై ప్రసంగించారు.

హైద్రాబాద్ పాలిటెక్నిక్

ప్రధాని నెహ్రూజన్మదినోత్సవంపట్ల దర్శనంగా అటం పోటీలను రోజు హైద్రాబాద్ పాలిటెక్నిక్ ఎదుట రంగు పోటీలను నిర్వహించినది "ప్రపంచ శాంతి దూత నెహ్రూ" అనే అంశంపై జరిగిన వ్యాసరచన పోటీలో ఇంగ్లీషులో సామ్యూల్ సోహన్ (గవర్నమెంట్ పాలిటెక్నిక్) బాలికల పాలిటెక్నిక్ చెందిన [illegible] శాంత (తెలుగు) కుమారి పోఫియా మహబూబీ (ఉర్దు) బహుమతులను పొందారు.

## దక్షిణాఫ్రికాపై ఆంక్షల విధింపు

### తీర్మానానికి రాజకీయసంఘం ఆమోదం, సమితినుంచి బహిష్కరించాలని సిఫార్సు

ఐక్యరాజ్య సమితి, నవంబర్ 14

దక్షిణాఫ్రికాపై దౌత్య ఆర్థిక ఆంక్షలు విధించాలనీ, ఆ దేశాన్ని సమితి నుంచి బహిష్కరించాలనీ సమితి రాజకీయ సంఘం నిన్న రాత్రి సిఫార్సు చేసినది.

కాని ఈ రెండు సిఫార్సుల విషయంలోను జనరల్ అసెంబ్లీ ఆమోదం తప్పనిసరి కావించబడానికి తగినంత మెజారిటీ లభించలేదు.

దక్షిణాఫ్రికా జాతి వివక్షత విధానాన్ని నిరసించేలా చేసే నిమిత్తం సమితి సభ్యులకు అనుగుణ్యమైన చర్యలను, వేర్వేరుగాను సమష్టిగాను గైకొనవలసిందిగా అన్ని దేశాలను అభ్యర్థించే మరో తీర్మానాన్ని మాత్రం సమితి రాజకీయ సంఘం అత్యధిక మెజారిటీతో ఆమోదించినది ఈ తీర్మానానికి అనుకూలంగా 72, వ్యతిరేకంగా 2 ఓటులుగా 27 దేశాలు తటస్థవైఖరిని వహించినవి. ఈ తీర్మానంపైన అంతకుముందే మూడు తీర్మానాలు ఆమోదింపబడినవి కారణంగా ఓటింగ్‌లో తటస్థంగా ఉండిన దేశాల సంఖ్య తగినంతవి పరిశీలకులు పేర్కొంటున్నారు.

తీర్మానాలపై ఓటింగ్‌లో బ్రిటన్, అమెరికా దేశాలు కూడా తటస్థంగానే ఉన్నవి. తీర్మానాన్ని వ్యతిరేకించిన దేశాలలో ఒకటైన డెన్మార్క్ కూడా తటస్థంగానే ఉండటం జరిగినది. ఆంక్షలు బహిష్కరణ కొరకుతూ 31 దేశాలు (అధికభాగం ఆఫ్రికాలోనివి) ప్రవేశపెట్టిన తీర్మానంపై ఓటింగ్‌లో కూడా అమెరికా, బ్రిటన్ తటస్థంగానే ఉన్నవి.

దక్షిణాఫ్రికాకు పెట్రోలియం ఎగుమతిపై ఆంక్షలు విధించాలని ఆ దేశాన్ని సమితినుంచి బహిష్కరించే ప్రతిపాదనను భద్రతామండలి ఎదిరించాలనీ, ఆఫ్రికన్ వాసులపై అత్యాచారాలు జరపటంలోను రక్షణకానికి దోహదమయ్యే చర్యలలో వినియోగపడే సరంజామాను అదేశానికి రవాణా చేయటాన్ని నిషేధించాలనీ, రెండో తీర్మానంపై ప్రవేశపెట్టిన ఆమోదం పొందిన సవరణలను కోరినవి.

ఈ సిఫార్సులు యథాతథంగా భద్రతా మండలి ఆమోదం పొందటానికి ఆ మూడింట రెండువంతుల మెజారిటీ (తటస్థంగా ఉన్న ఓటు లెక్కలోకి రాకపోవటం) అవసరం నేటి రాత్రి ఈ సిఫార్సులతో కూడిన తీర్మానాలపై జనరల్ అసెంబ్లీలో చర్చ ప్రారంభం అవుతుంది.

31 దేశాలు సంయుక్త తీర్మానం మొత్తంగా మూడింట రెండువంతుల మెజారిటీన్ను వ్యతిరేకంగా ఎక్కువ ఓట్లు లభించినవి అ తీర్మానాన్ని కొంత హెచ్చరికతో ఉన్న రెండో తీర్మానానికి అనుకూలంగా 72 వ్యతిరేకంగా 2 ఓటులుగా 27 దేశాలు తటస్థంగా ఉన్నవి.

దక్షిణాఫ్రికా పోర్చుగీస్ దేశాలు మాత్రమే వ్యతిరేకంగా ఓట్లు చేసినవి.

సమితి రాజకీయ సంఘం ఓటింగ్‌లో వ్యక్తమైన ధోరణి జనరల్ అసెంబ్లీలో కూడా తటస్థంగా ఉండటం అవసరమైతే మూడింట రెండు వంతుల మెజారిటీ అడ్డుకు బహిష్కరణ సిఫార్సులను లభించటం సాధ్యం కాదు

ఈ రెండు తీర్మానాలకు మధ్యేమార్గంగా రాజీ పరిష్కారాన్ని రూపొందించేందుకు కొత్తగానే నమూలీ చనలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. (రాయిటర్)

## రష్యన్ భద్రతా సంఘ అధ్యక్షుని తొలగింపు

మాస్కో, నవంబరు 14

రష్యా ప్రతిపత్తి భద్రతాసంఘం అధ్యక్షుడు సమితినుంచి అలియాండర్ షెలెపిన్‌ను తొలగించినట్టు టాస్ వార్తా సంస్థ ప్రకటించినది ఆయనను మరొకని అధ్యక్షుడిగా టాస్ తెలిపింది.

## భౌతిక, ఆధ్యాత్మిక విలువల సమన్వయావశ్యకత

### ఢిల్లీ పారిశ్రామిక ప్రదర్శనను ప్రారంభిస్తూ ఉపరాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబరు 14

భౌతికవాద, ఆధ్యాత్మిక విలువల సమన్వయాన్ని సాధించవలసిందిగా ఉపరాష్ట్రపతి డాక్టర్ యస్. రాధాకృష్ణన్ నేడిక్కడ ఉద్బోధించారు.

ప్రపంచంలో ప్రదర్శనలలో అత్యంత విస్తృతమైన వాటిలో ఒకటి అయిన భారత పారిశ్రామిక ప్రదర్శనకు నేడిక్కడ ప్రారంభోత్సవం జరుపుతూ- ఆధునిక పరిణామంలో మనకు ఎదురు సత్యంగా నుంచుకుంటి ఆధ్యాత్మిక దృక్పథాన్ని సమన్వయం చేయటం ఇ విషయంలో అభివృద్ధి చెందిన కొన్ని దేశాలలో వలెనే మన దేశంలోని ప్రజలకూడా విపరీతంగా మనోవైకల్యాలకు గురికాకుండేందని డాక్టర్ రాధాకృష్ణన్ హెచ్చరిక చేశారు.

పెద్ద జట్టు ప్రారంభిస్తూ వివిధ దేశాల రాయబారోద్యోగులు పాల్గొన పారిశ్రామిక వేత్తలు తమ సరుకులతో ప్రారంభోత్సవానికి అంతరాయం కలిగినది.

ఇటీవల హాలెండ్, హంగరీ, పశ్చిమ జర్మనీ దేశాలలో తాను జరిపిన పర్యటనను ప్రస్తావిస్తూ, తాను సంపన్నుడనే ఉన్నామని కాని సుఖంలేదని ఆదేశాల నాయకులు ముక్తకంఠంతో తనకు తెల్పినట్లు ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు

కేవలం సంపదవల్లనే మానవుడు సంతుష్టి చెందజాలదని డాక్టర్ రాధాకృష్ణన్ ప్రకటించారు

గతవర్షంకంటే ఈసారి ప్రదర్శనం విస్తృతం అనేవిషయం భారత దేశ పారిశ్రామికాభివృద్ధికి ఇతర దేశాలు చూపు మిగతా దక్షిణ రాష్ట్ర ప్రభుత్వాలు తీరిచాలి.

తున్న ఆసక్తికి కారణమనియన్నారు. దేశ పరిశ్రమలు ఇతర దేశాలవలె జరగడానికి సాధ్యపడుతాయని, నీతిపరమైన ప్రణాళికను జరుపుతూ సర్వహింసకూడనికి అనుసరించిన గాంధేయ మార్గం ప్రాధాన్యం లభించ గలదనీ ఆయన అన్నారు. భారత దేశం స్వయం సమృద్ధమైన ఆర్థిక వ్యవస్థను త్వరలో సాధించు కోగలదని ఆయన అన్నారు.

పంట లోను, అవసరాలలోను, పనితనం ఉన్న వ్యక్తి సాధనను తొలగించి పారిశ్రామికాభివృద్ధి సామాన్య ప్రజలస్థాయిని పెంచి యోగలదని ఆయన అన్నారు.

ఆర్థిక సామ్య సమానతను కూడా సాధించాలనీ అందరికీ సమానావకాశాలను కలిగించి సాంకేతికమైన అభివృద్ధి చెందిన సామాజిక వ్యవస్థ అవసరమని ఆయన అన్నారు.

ప్రదర్శనం అధ్యక్షుడు శ్రీ మదన్ మోహన్ చాగ్లా స్వాగతంచెప్పారు

## రాబోయే ఎన్నికలకు 550 లక్షల వ్యయం

నాగపూర్, నవంబరు 14

రాబోయే ఎన్నికలకు 505 కోటుఖర్చు కాగలదని ఎన్నికల ప్రధానాధికారి శ్రీ కె. వి. సుందరం నేడిక్కడ అన్నారు. దీనిలోనుంచి 3 కోట్లు కేంద్రంఇస్తుంది.

## హయగ్రీవాచారికి వ్యతిరేకంగా కాంగ్రెస్ సభ్యుల ప్రచారం

### చర్య గైకొనాలని శ్రీ సంజీవరెడ్డి ఆదేశం

హైదరాబాదు, నవంబరు 14

(ఆంధ్రభూమి ప్రతినిధి)

రాబోయే ఎన్నికలలో అధికార కాంగ్రెసు అభ్యర్థి శ్రీ హయగ్రీవాచారికి వ్యతిరేకంగా పోటీచేస్తున్న శ్రీ విజయపాల్ రెడ్డిని బలపరచాలని అంటూ కాయంపేట గ్రామంలోని జరిగిన బహిరంగసభలో కాంగ్రెసు ప్రముఖులు శ్రీయుతులు ఆర్. ముకుందరెడ్డి తో రంగారెడ్డి, చింతల వజీరింగారెడ్డి ప్రసంగాలు చేశారని "ఆంధ్రభూమి"లో వచ్చిన వార్తను చూచి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి అసత్యాలు, అర్థసత్యాలు నోటీసు ఇవ్వాలని ఆదేశించారని. వారి వివరణ నిజమే అయితే ఎలాంటి విచారణ లేకుండానే వారి విషయంలో బహిష్కరించాలని సంబంధిత వారిని వి. వి. వి. ప్రధాన కార్యదర్శి శ్రీ [illegible] వెంకటరాజా వేరు తెలిపారు. ఆ సభ్యులపై త్వరలోనే సమగ్ర చర్యలు గైకొన బోతున్నట్లు ఆయన వెల్లడించారు.

## కార్పొరేషన్ స్పెషల్ కమిటీల ఎన్నికలు

హైదరాబాద్, నవంబర్ 14

వివిధ పెషల్ కమిటీలకు సభ్యులను ఎన్నుకొనటానికి మునిసిపల్ కార్పొరేషన్ సర్వ సభ్య సమావేశం రేపు జరిగినప్పుడు ప్రతి కమిటీకి ఒక పేపర్ చొప్పున వ్రాయటానికి కాంగ్రెస్ మునిసిపల్ పార్టీ నేడిక్కడ సమావేశమై నిర్ణయించినది. (ఎ ఎన్ ఎస్)

## ఫిన్నిష్ పార్లమెంటు రద్దు

హెల్సింకి నవంబరు 14

ఫిన్లాండ్ పార్లమెంటు నేటి రాత్రి రద్దు అయినది.

## శ్రీమతి ఢిల్లీప్రయాణం

హైదరాబాద్ నవంబర్ 14

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమతి నేడిక్కడినుంచి ఢిల్లీ వెళ్లారు. (ఎ.ఎన్ ఎస్)

హైదరాబాద్ నవంబరు 14

ఆంధ్రప్రదేశ్ వ్యాయామం మరవటి సమావేశం డిసెంబర్ 16 నాడు జరుగుతుంది.

పన్నెండవ టి. బి. సీళ్ల విక్రయ ఉద్యమం

(టి బి అసోసియేషన్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ, అధ్వర్యం క్రింద)

మీ కుటుంబాన్ని ఈ భయంకర వ్యాధి-టి. బి. నుంచి రక్షించడానికి, సంఘానికి శత్రువైన ఈ వ్యాధి-టి.బి.ని పారద్రోలడానికి ఆంధ్రప్రదేశ్‌లో టి. బి. వ్యాధికి గురైన వందలాది వేలమందికి జీవితాశను, సంతోషాన్ని చేకూర్చడానికి

టి. బి. సీళ్లను యథోచితంగా కొనండి

గుర్తుంచుకోండి! ప్రతి వందమందికి ఒకరు చొప్పున టి.బి.తో బాధపడుతున్నారు. మనిషికి ఒక నయా పైసచొప్పునచూసుకున్నా ఆంధ్ర ప్రదేశ్‌లో 3.5 లక్షల రూపాయలు సమకూరుతాయి.

ఒక టి.బి. సీలు ఖరీదు 10 నయాపైసలు మాత్రమే.

ఈ టి.బి.సీళ్లు హైదరాబాదులో బర్కత్‌పురాలో ఉన్న టి.బి.ఎసోసియేషన్ యొక్క ఆంధ్ర ప్రదేశ్ కార్యాలయంలోను, రాష్ట్రమంతటా ప్రభుత్వ కార్యాలయాలలోను, స్థానిక స్వపరిపాలనా కార్యాలయాలలోను, డిస్పెన్సరీలలోను దొరుకును. ఇతర వివరాలను మీకు సమీపంలో నున్న ఆరోగ్య, వైద్య శాఖాధికారిని కలుసుకోండి.

ప్రకటన స్థలాన్ని విశాలంగా ఇచ్చిన వారు

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్, బొంబాయి-57.

## పంచాంగం

బుధవారం 15-11-1961

శ్రీ క్రోధి నామ సంవత్సర కార్తీక శుద్ధ నవమీ ఉదయం 6.40 వరకు, ఉపరి అష్టమి తెల్లవారుజామున 4-43 వరకు. శ్రవణం ఉదయం 7-3 వరకు ఉంటిదని తెల్లవారు జామున 5-47 వరకు. వర్జ్యం ఉదయం 10-10 మొదలు 12.21 వరకు అమృతఘడి.

వ్యాపారస్తులకు వెనుదిరుగరాలుపుంది. ప్రతి కార్యమందు మనోదైర్యముండుట మంచిది. పొగాకు లేక ధాన్యాలు అమరాలు విలక్షణగా ఉండును.

రైతులకు: వ్యవసాయ పనులకు అనుకూలముకాదు

మంచిచెడ్డలు: బంధువులతో వ్యవహరించుటకు, గవర్నమెంటువారలకు, కాంట్రాక్టులకు, అగ్రిమెంట్లకు డబ్బు లావాదేవీలకు, ప్రయాణాలకు మంచిదిగాదు పాయింతం స్త్రీత్రియాపారాలకు సామాన్యంగా ఉండును.

అంగారకసంఖ్య:- 9-0-5

# ఆంధ్రభూమి

బుధవారం నవంబరు 15, 1961

## కర్నల్ భట్టాచార్య

ఇటీవలి చరిత్రలో కర్నల్ భట్టాచార్య విషాదోదంతం వంటిది మరొకటి ఉండబోదు. స్పర్థలనేసరికి చిన్న విషయాలలో కూడా పాకిస్తాన్ ప్రభుత్వం ఎంత అమానుషంగా ప్రవర్తించగలదో యీ సంఘటన రుజువు చేస్తున్నది.

సంఘటనలోని యథార్థ విషయాలు అందరికీ తెలుసు: పశ్చిమ బెంగాల్-పాకిస్తాన్ సరిహద్దులో, మన భూభాగంలోకి చొచ్చుకువచ్చి పాకిస్తాన్ దుండగీడులు కర్నల్ భట్టాచార్యను బలవంతంగా ఎత్తుకు పోయారు. సరిహద్దు దాటి పాకిస్తాన్ భూభాగంలోకి కర్నల్ భట్టాచార్య వచ్చాడనీ అతడు గూఢచారి అనీ పాకిస్తాన్ ప్రభుత్వం అతనిపై నేరమారోపించి, 'మార్షల్ లా' ప్రకారం మిలిటరీ కోర్టులో కేసు బనాయించి విచారణ చేసింది. మాసాలపాటు నడచిన ఆ కేసు మొన్ననే పూర్తి చేరిది, భట్టాచార్యకు ఎనిమిది సంవత్సరాలు కఠిన శిక్షవేశారు.

పొరుగు దేశానికి చెందిన ఒక ఉన్నత మిలిటరీ ఆఫీసరును బలవంతంగా ఎత్తుకు పోవడమే కాకుండా, బనాయింపు కేసుతో మాతుకమైన శిక్ష విధించిన పాకిస్తాన్ పొకడ సభ్య ప్రపంచాన్ని విస్మయ పరచింది

లోగడ అమెరికన్ గూఢచారి జాన్ పవర్స్ విమానాన్ని సోవియట్ భూభాగంలో రష్యా మిలిటరీ శకలాలు పడగొట్టాయి. జాన్ పవర్స్ గూఢచారి అని అమెరికన్ ప్రభుత్వం గూడా అంగీకరించింది. జాన్-అమెరికన్ ప్రభుత్వం, ప్రజలు ఒక్కుమ్మడిగా హాహాకారాలు చేసి, పవర్స్ కోసం బ్రహ్మాండమైన ఉద్యమాన్ని లేవదీసి, ఆ ఉదంతాన్ని ప్రచ్ఛన్న యుద్ధంలో భాగంగా చేశారు

అభాగ్యుడయిన కర్నల్ భట్టాచార్యకు జరిగినఅన్యాయానికి ఇక్కడ మన దేశంలో ఎవరికీ చీమకుట్టినట్టయినా లేకపోవడం మన జాతి దురదృష్టం ఇండియా ప్రభుత్వం కూడా "ప్రొటెస్టు నోటులు" పాకిస్తాన్ ప్రభుత్వానికి వ్రాయడంతో సరిపెట్టుకుంటున్నదిగాని అంతకన్న బలమైన చర్య లేవీ యింతవరకు తీసుకోలేదు.

శిక్షవడిత తరువాత మొన్న మన విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు పాకిస్తాన్ దౌత్య కార్యాలయ ప్రతినిధితో సంప్రదింపులు జరిపారు. వాటివల్ల సత్ఫలితాలు ఎంత వరకూ వస్తాయోగాని, యీఉపంతాన్ని ఇండియా ప్రభుత్వం యింకొంచెం తీవ్రంగా తీసుకుని భట్టాచార్య విడుదలకు పాకిస్తాన్‌పై ఒత్తిడి తేవడం చాలా అవసరం. ఇదికేవలం ఒక వ్యక్తికి సంబంధించిన విషయం కాదు దీని ప్రభావం ఇండో-పాకిస్తాన్ సంబంధాలపై ప్రసరించి తీరుతుందని పాకిస్తాన్ అధినేతలకు స్పష్టం చేయాలి. ఇది అంత తేలిక సమస్యకాదు. మన సైన్యశాఖలోని ఒక సీనియర్ ఆఫీసరును, అందులో మన సరిహద్దుల రక్షణలో నిమగ్నుడై ఉండగా, అన్యాయంగా అతనికి ఆపత్తు సంభవిస్తే చేయవలసినదంతా చేసి అతన్ని విడిపించడం మన ప్రభుత్వ కర్తవ్యం.

విదేశ యాత్రి నుండి ప్రధాని నెహ్రూ తిరిగిరాగానే భట్టాచార్య ఉదంతాన్ని స్వయంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటారని ఆశిద్దాము.

ఇక్కడింకొక జిజ్ఞాస మన పాకిస్తాన్ సరిహద్దులలో కాని చైనా సరిహద్దులోగాని, మన గస్తీ దళాల ఆఫీసర్లను అంత సులభంగా అవతల మనుషులు వచ్చి ఎలా ఎత్తుకు పోగల్గుతున్నారనేది కూడా కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిశీలించవలసి ఉంది. గస్తీ దళాలు అంత నిస్సహాయంగా ఉంటే, వాటి కృషి, నిష్ప్రయోజన మవడమే కాక, మన సరిహద్దు రక్షణ చర్యలు హాస్యాస్పదంగా పరిణమిస్తాయి. రక్షణ లేనిచోట్ల పాకిస్తాన్ దుండగీడులు జొచ్చుకువచ్చి ఆస్తులు కొల్లగొట్టి, మనుషులను చెరబడుతున్నారు. కాని, గస్తీదళాలను కూడా ఎత్తుకు పోగలుగుతున్నారంటే మన విధానంలోనే ఏదో లోపముండి తీరాలి. సరిహద్దు రక్షకులే నిస్సహాయులు కావడం శోచనీయం ప్రత్యర్థులను ఎదుర్కొని, వారిని తిప్పికొట్టగలిగే బలం, ఆయుధ సహాయం, మన రక్షక దళాలకుండాలి. ఈ విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాలను రూపొందించవలసి ఉంటుంది.

## ముఖ్యమంత్రికి ఆయుర్వేద కళాశాల విద్యార్థుల విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 14

శుద్ధ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు నిన్న ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యను కలుసుకొని తమ సాధక బాధకాలను తెలియచేశారు

తమకళాశాలను ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధం కలుగజేసినందుకు కొరతూ విద్యార్థులు ఈ నెల 1వ తేదీ నుండి సమ్మె చేస్తున్నారు.

తమ కోరికలను పాటుపడతామని సంతోషిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు విద్యార్థుల ప్రతినిధి ఒకరు అన్నారు (ఎ.ఎన్.ఎస్.)

# సైనికబలం పెంచుకొనటమే నేటి పరిస్థితికి విరుగుడు

:(o):

## నాటో సెక్రెటరీ జనరల్ ధోరణి

పారిస్ నవంబరు 14

గత ఏడాదికాలంలో ప్రపంచ రాజకీయ పరిస్థితి చాలా దిగజారిపోయిందనీ, మనం నేడు ప్రచ్ఛన్న యుద్ధకాలం నాటి పరిస్థితులలో ఉన్నామనీ, నాటో సెక్రెటరీ జనరల్ శ్రీ జర్క్‌సిక్కర్ నిన్న నాటోదేశాల వార్షిక సభలో అన్నారు ఈ సమావేశానికి 15 దేశాల ప్రతినిధులు హాజరైనారు.

పశ్చిమంలో విజ్ఞానశాస్త్ర సహకార సమూహం మేరలో లేనన్నారు శ్రీ సిర్. 1949 లో నాటో ఒడంబడిక చేసుకోక పూర్వం మధ్య ఐరోపా దేశాలపై రష్యా ఎలాంటి దుష్ప్రచారం సాగించిందో నేడు తిరిగి అదే దుష్ప్రచారాన్ని సాగిస్తున్నదన్నారు.

అందువల్ల నాటో విధానం జయప్రదం కావాలంటే సైనిక బలం ఒక్కటే మార్గం అని ఆయన అన్నారు

బెర్లిన్‌పై రష్యా చెప్తున్న బెదిరింపుల వల్ల అట్లాంటిక్ ఒడంబడిక బలపడవలసి ఉంటుందని గ హింసాలవి వదనీ విరమణ చేస్తున్న అధ్యక్షుడు శ్రీ విల్స్‌లాంగ్విల్లీ (నార్వే) అన్నారు.

200 మంది పార్లమెంటేరియన్లు హాజరయిన యీ సమావేశం అయిదు రోజులు జరుగుతుంది. నాటో సైనికశక్తి, రాజకీయ ఐక్యత, అణ్వస్త్రాల అదుపు, అణ్వాయుధ యుద్ధంలో పౌరుల రక్షణ అటాటిక్ దేశాల అరిక సంబంధ మున్నగు అంశాలపై చర్చ జరుగుతాయి.

స్కాండినేవియ విదేశాంగ మంత్రి మార్టిన్ మర్రిలి మాటాడుతూ బెర్లిన్ సమస్య మొత్తం స్వేచ్ఛా ప్రపంచ సమస్య అన్నారు.

## జాతీయ సమైక్యత, ఆధ్యాత్మిక పునరుజ్జీవన మహాసభ

### 17వ తేదీన శ్రీ చంద్రమౌళిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, నవంబరు 14

నవంబరు 17 సాయంకాలం పాత్ నగరంలో జాతీయ సమైక్యత ఆధ్యాత్మిక పునరుజ్జీవనం కాంగ్రెస్‌కు దేవాదాయ ధర్మాదాయ మంత్రి శ్రీ కిలారు చంద్రమౌళి ప్రారంభోత్సవం చేస్తారు. కాసన సభ డెప్యూటి స్పీకరు శ్రీమతి టి యస్. పద్మలక్ష్మి అధ్యక్షత వహిస్తారు

### మేడ్‌చల్ శాఖకు నేడే ప్రారంభోత్సవం

జాతీయ సమైక్యత, ఆధ్యాత్మిక పునరుజ్జీవనం కాంగ్రెస్ మేడ్‌చల్ శాఖను రేపు మేడ్‌చల్‌లోని పాఠశాలలో శిక్షణ పాఠశాలలో జిల్లా వరిషత్తు అధ్యక్షుడు శ్రీ యం. యస్ లక్ష్మీపరమయ్య ప్రారంభిస్తారు.

శ్రీ డి. డి. ఇటాలియా యం పి అధ్యక్షత వహిస్తారు

### తాండూరు శాఖ

జాతీయ సమైక్యత, ఆధ్యాత్మిక పునరుజ్జీవనం కాంగ్రెస్ తాండూరు శాఖను యీ నెల 10వ పురోపాఠక సంఘాధ్యక్షుడు శ్రీ కె పార్వతప్ప అధ్యక్షతను జరిగిన సమావేశంలో ఏర్పాటు చేశారు.

కేంద్ర సంఘ కార్యదర్శి శ్రీ కె. వెంకటాచలం యీ కాంగ్రెస్ లక్ష్యాలను వివరించారు.

స్థానిక జాతీయ సమైక్యతా సంఘానికి శ్రీ హ్యాతప్పను అధ్యక్షుడుగాను డాక్టర్ బషరుద్దీన్ అహ్మద్‌ను ఉపాధ్యక్షుడుగాను శ్రీ రాఘవేందర్‌రావును కార్యదర్శిగాను శ్రీ డి. యస్. శామ్యూల్‌ను కోశాధికారిగాను ఎన్నుకొన్నారు. మరో 27 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

## యాకుత్‌పురా ప్రజలకు నీటి సరఫరా

### నవంబరు 25 లోగా చర్య తీసుకోకపోతే సత్యాగ్రహం

హైదరాబాదు, నవంబరు 14

యాకుత్‌పురా సమీపంలోని వాగుదారి. టాకీయా రోషన్ నివాసులు నగరవాటర్ వర్క్సుశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు ఒక నోటీసు పంపుతూ, నవంబరు 25 లోగా యీ ప్రాంత ప్రజలకు నీటిసౌకర్యం కలిగించిందుకు తగిన చర్యలు తీసుకోకపోతే, ప్రజలు తమ కోర్కెలు యీడేర్చుకొనేందుకుగాను ఒక ఉద్యమం ప్రారంభించగలరని హెచ్చరించారు.

ఇక్కడి పేదసల్లాలవద్ద ప్రతిరోజూ ఉదయం ఎన్నికలు జరగడం ఆచారమై పోయింది ఇండిపెండెంట్ సల్లాలు అసలే లేవు.

మహ్మద్ రషీద్‌ఖాన్ నాయకత్వాన ఒక కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేశారు.

## ముద్రాను బడిపిల్లలకు మధ్యాహ్న భోజనం

### శాసనసభలో ప్రశ్నోత్తరాలు

మద్రాసు, నవంబరు 14

తమిళనాడులోని పాఠశాలల పిల్లలకు ఇక మధ్యాహ్నభోజనం ఏర్పాటు చేయడం సాధ్యమని అమెరికా సంస్థ హామీ ఇచ్చినట్లు నిన్న అసెంబ్లీలో శ్రీ జి. సుబ్రహ్మణ్యం శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంలో తెలిపారు.

ఇప్పటికిస్తున్న భోజనం 1962 జనవరి నెలలో పూర్తవుతుంది.

## ప్రభుత్వం తెలుగు టైపురైటర్లను తయారుచేయాలి

### శ్రీ వెంపటి పురుషోత్తం భావం

విజయవాడ, నవంబరు 14

ఆంధ్రరాష్ట్ర సాంకేతిక వాణిజ్య సంస్థల ద్వితీయ మహాసభకు నిన్న శ్రీ వెంపటి పురుషోత్తం యం. యల్. సి పాఠంలో ప్రారంభం చేశారు ఈ సభ హిందూ హైస్కూలులో జరిగింది

ప్రభుత్వం తెలుగు టైపురైటర్లు తయారు చేసి సరఫరాకు ఈ టైపు ఇన్‌స్టిట్యూట్ కృషిచేయాలని శ్రీ పురుషోత్తం మాచించారు.

ప్రభుత్వం అధికారభాషగా జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలను తెలుగుకు ప్రాముఖ్యాన్ని ఇవ్వవలసింది కాబట్టి, తెలుగు టైపురైటర్లకు గిరాకీ ఉంటుందనీ, వాటిని ప్రభుత్వం తయారుచేసి వస్తులు చేయాలనీ అన్నారు.

వాణిజ్యానికి సంబంధించిన అంశాలలో ఆంధ్ర, తెలంగాణాలకు ఒకేరకపు పాఠ్యక్రమాన్ని రూపొందించాలన్నారు. షార్టు హాండు టైపు రైటింగు ఇన్స్టిట్యూట్‌కు శాశ్వత గుర్తింపు ఇవ్వాలనీ ఏటేటా గుర్తింపునువుపరించే పద్ధతిని తీసివేయాలనీ అన్నారు.

వైనోగ్రాఫర్ల సమర్థతపై పరీక్షలను వ్యవస్థ యాపకూ ఆధారపడి ఉన్నదని ఆధ్యక్షుడు శ్రీ ఆర్. కె పేపా తన అధ్యక్షోపన్యాసంలో అన్నారు.

అహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ పి వి రామనాథయ్య అతిథులకు స్వాగతం చెప్పారు.

కార్యదర్శి శ్రీ పాండురంగారావు శ్రీ యం. వి. హనుమంతరావు, శ్రీ వి.వి. రమణమూర్తి శ్రీ ఇ. సూర్యనారాయణ ప్రసంగించారు

మెట్రిక్యులేట్సు కానివారికి కూడా పాంశోధన పరీక్షలకు హాజరయే అవకాశముండాలనీ, 40 మంది అభ్యర్థులకు మైనరిటీస్ కోటాలో పరీక్ష కేంద్రాలను ప్రారంభించాలని తీర్మానాలు చేశారు.

## మంత్రులకు పౌర సన్మానాలు

### పురపాలకసంఘాల ఖర్చును పెంచాలని అభ్యర్థన

హైదరాబాద్ నవంబరు 14

మంత్రులకు పౌర సన్మానాలు చేసేందుకయే ఖర్చును రు 50లు నుంచీ రు 100 కు పెంచమని ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్ర పురపాలక సంఘాధ్యక్షుల మండలి నిన్న శ్రీ ముప్పన రామారావు అధ్యక్షతను సమావేశమై తీర్మానించింది.

ప్రస్తుతం మంజూరు చేసిన ధనం చాలా స్వల్పమనీ, చాలాకాలం నుంచీ పైఅధికారులు ఈ సన్మానాలను ఘనంగా చేయాలనీ సూచిస్తూ వస్తున్నారనీ కొందరు సభ్యులు అన్నారు.

అనంతరం అవుతున్న ఖర్చును పురపాలక సంఘాధ్యక్షుడు స్వంత జేబులోనుంచి భరించవలసి వస్తున్నదని అధ్యక్షుడు అన్నారు.

జిల్లా పురపాలక సంఘాల చట్టాన్ని సవరించి పురపాలక సంఘాలకు "అల్డర్‌మన్"ను ఎన్నుకొనే అవకాశం కల్పించాలని మరో తీర్మానం చేశారు.

అధికార వికేంద్రీకరణలో ఒక భాగంగా పంచాయతీరాజ్‌ను ప్రోత్సహిస్తున్నట్లే పురపాలక సంఘాలను కూడా ఆ స్థాయికి చేయాలని ప్రతినిధి ఒకరన్నారు.

## జాతీయ క్రమ శిక్షణ పథకం

### శ్రీ సి. డి. దేశముఖ్ ప్రశంస

పిలిభీత్ (రాజస్థాన్), నవంబర్ 14

యువజనులలో జాతీయ సమైక్యతా భావాన్ని ప్రబోధించేందుకు జనరల్ థాన్సే సూచించిన జాతీయ క్రమ శిక్షణ పథకం ఉత్తర ప్రదేశ్ మైనదని జాతీయ సమైక్యత మంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ అభివర్ణించారు.

కేంద్ర శిక్షణ సంస్థలో శిక్షణ పొందుతున్న వారిముందు శ్రీయుత ప్రసంగించారు.

## తెలంగాణాలో స్వతంత్రపార్టీ నాయకుల పర్యటన

హైదరాబాదు నవంబరు 14

మాజీ శాసనసభ్యుడు నాయకుల శ్రీ జి. లక్ష్మీనరసింహారావు శ్రీ దేవ్ కిష్టయ్య నిన్నటి నుండి ఆదిలాబాదు జిల్లాలో పర్యటిస్తారు.

## నేపాల్‌లో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థా స్థాపనకు ఉద్యమం

### గూర్ఖా పరిషత్తు నిర్ణయించినట్టు భారత షంషేర్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 14

నేపాల్‌లో పార్లమెంటరీ ప్రజాస్వామిక వ్యవస్థను పునఃస్థాపించడానికి ఉద్యమం సాగించాలని నేపాల్ జాతీయ గూర్ఖా పరిషత్తు నిర్ణయించుకున్నదని రిజర్వుబ్యాంకు నేపాల్ పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడుగా వున్న భారత్ షంషేర్ నిన్న ప్రకటించారు.

ఈ ఉద్యమం అహింసాయుతంగా సాగుతుందనీ ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించడానికి విదుడాలకి గూర్ఖా పరిషత్తు తనకు అధికారాలను దత్తం చేసిందని ఆయన వెల్లడించారు. ఈ ఉద్యమ నిర్వహణలో తాను నేపాల్ ప్రతికలతో సహకరించడానికి నిర్ణయించుకున్నానని తనకు ప్రజల మద్దతు వున్నదనీ అన్నారు.

రోంలో జరిగిన సోషలిస్టు ఇంటర్నేషనల్ సమావేశంలో పాలొని శ్రీ షంషేర్ ఇటీవలనే స్వదేశానికి తిరిగి వచ్చారు కలకాలంగా ప్రముఖ నేతలీలను త్వరలోనే సమావేశపరిచి ఉద్యమం గురించి వారితో చర్చలు జరుపుతానన్నారు.

ప్రజాస్వామిక వ్యవస్థను పోలీసరాజ్‌గా రూపొందించే విధంగా రాజ మహేంద్ర పరిపాలన కొనసాగుతున్నదనీ అనేక దమన చర్యలకు ప్రజలు గురి అవుతున్నారనీ షంషేర్ అన్నారు. పార్టీలు మారికారాన్ని చలాయించడానికి రాజ మహేంద్ర అభిలషిస్తున్నారన్నారు.

## విజయవాడ కళాశాల రజితోత్సవాలు

### డిసెంబర్‌లో ఏర్పాటు

విజయవాడ, నవంబరు 14

యస్. ఆర్. ఆర్. వి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల రజతోత్సవాలు డిసెంబరులో జరుగుతాయి.

ఈ కళాశాల 1937 లో వెంకట్రావు, కీర్తిశేషులు రాజారంగయ్య అప్పారావుబహదూర్ వారు నెలకొల్పిన విద్యాసంస్థలకు ధర్మవంతయి కళాశాలను నిర్వహిస్తున్నారు

1946 లో ఇది మెంబరుతరగతి కళాశాల స్థాయికి వచ్చింది 1948 లో ప్రసిద్ధ పారిశ్రామికవేత్త శ్రీ వి. వి. రెడ్డి యీ కళాశాల కార్యవర్గంలో చేరారు.

ప్రస్తుత విద్యాసంవత్సరం ఈ రజతోత్సవాలను ఏర్పాటు చేస్తున్నారు

## సెప్టెంబర్‌లో తిరుపతి దేవస్థానం ఆదాయం 6 లక్షలు

తిరుపతి నవంబర్ 14

తిరుమల-తిరుపతి దేవస్థానం నిర్వహణలో ఉన్న దేవాలయాలలో సెప్టెంబరు నెలలో రూ॥ 6 64 963-85 ఆదాయం వచ్చింది ఇందులో వేంకటేశ్వర దేవాలయ ఆదాయం రూ॥ 6 50 182-45

## ఉజ్జయినిలో కాళిదాస ఉత్సవాలు

హైదరాబాదు, నవంబరు 14

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్కృత ప్రత్యేకాధికారి శ్రీ కె. లక్ష్మీనరసింహశాస్త్రి ఉజ్జయినిలో నవంబరు 22, 23 24 తేదీలలో జరిగే కాళిదాస ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్ ప్రతినిధిగా హాజరవుతారు.

నవంబరు 19 న వీరు ఉజ్జయినికి బయలుదేరి వెళ్తారు

## ఆంధ్రా బ్యాంకు తరలింపు

### బందర్ మునిసిపాలిటీ నిరసన

మచిలీపట్నం నవంబరు 14

పురపాలక సంఘం నిన్న సమావేశమై ఆంధ్రా బ్యాంకువారి కొన్ని భాగాలను హైదరాబాద్‌కు తరలించే విషయంపట్ల నిరసనను తెలియజేశారు.

## బ్రిడ్జి తృతీయ జాతీయ పోటీలు

### డిసెంబరు 7 నుంచి ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 14

డిసెంబరు 7 నుంచి పతేపైదాన్‌లో జరిగే బ్రిడ్జి పోటీలలో ఇంతవరకు 11 రాష్ట్రాలు పాల్గొనటానికి దరఖాస్తు చేశాయి. నవంబరు 28 దరఖాస్తు చేరడానికి ఆఖరు గడువు

డిసెంబరు 7వ చీఫ్ సెక్రెటరీ శ్రీయం. పి పాయ్ ఈ ఆటల పోటీలకు ప్రారంభోత్సవం చేస్తారు

డిసెంబరు 17వ గెలిచినవారికి ముఖ్యమంత్రి శ్రీ వంతీయ్య బహుమతి ప్రదానం చేస్తారు.

హైదరాబాదు జట్టుకు శ్రీ ఎ.రామమూర్తి నాయకత్వం వహిస్తారు. శ్రీ ఎ యస్. పట్నాల్లా. గులాం హుసేన్ హుస్సేన్‌సింగ్, అంజాద్ అలీఖాన్, అలిముర్తాజ క్వాడ్రి పాల్గొంటారు.

# ప్రజలే ద్రవిడస్తాన్ కోరితే రాజకీయ సన్యాసం

:(o):

## మున్నేట్రికజగం నాయకులకు మద్రాసు ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యం సవాలు

మద్రాసు నవంబరు 14

ప్రత్యేక ద్రవిడస్తాన్‌ను ఏర్పాటు చేయడమే మా లక్ష్యం అని వర్తకులకు తెలిపివచ్చే ఎన్నికలలో పోటీ చేయని అని ద్రవిడమున్నేట్రి కజగం మద్రాసురాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ వి సుబ్రహ్మణ్యం సవాలు చేశారు

రాష్ట్ర శాసనసభలో "జాతీయ సమైక్యత" పై మాదు గంటలపాటు జరిగిన చర్చలకు సమాధానమిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ఇలా అన్నారు: ప్రత్యేక ద్రవిడస్తాన్ కావాలని ప్రజలు కోరుతున్నట్లు రుజువయితే రాజకీయ రంగంనుంచి నేను నిష్క్రమిస్తాను అలా కాక ద్రవిడస్తాన్ ఏర్పాటును ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తేలితే ద్రవిడమున్నేట్రి కజగం నాయకులు రాజకీయ రంగంనుంచి నిష్క్రమించడానికి సిద్ధంగా వున్నారా?

"ద్రవిడస్తాన్ ఏర్పాటు అసాధ్యం ఎవరూ కోరడంలేదు ఈ కోర్కెకు తమిళుల మద్దతు లేదు ఇదివరకటి ఆందోళన ఎంత రవ్వన మా నుకుంటే అంత మంచిది.

"ద్రవిడస్తాన్ అనేది ఎప్పుడైనా ఒక ప్రత్యేక రాష్ట్రంగా కాని దేశంగా కాని వున్నదా? అలా అని చరిత్రనుంచి ఒక్క ఉదాహరణైనా ద్రవిడ మున్నేట్రి కజగం నాయకులు చూపెటగలరా? తమిళుల చరిత్రనుచూస్తే చేర, చోళ, పాండ్య రాజ్యాల మధ్య ఎప్పుడూ యుద్ధాలు జరుగుతూ వుండినట్లు తేలుతుంది ద్రవిడ మున్నేట్రి కజగం నాయకుల కిలజమైన ద్రవిడస్తాన్ ఏర్పరించే ఆశను దాచి, వైశ్యాలయిపోయిన వారు మాకుకూడా ప్రత్యేక రాష్ట్రాలు కావాలని ఆందోళన లవదీస్తే ఏమవుతుంది?

"శ్రీ అన్నాదొరైను నేను కొన్ని పర్యాయాలు అడుగడ్డాను నన్ను ద్రవిడస్తాన్‌లో తమిళానికి ఎటువంటి స్థితి వుంటుంది? సమాన స్థితిని తెలుగుంటుందా? తక్కువ స్థితిని వుంటుందా? తక్కువ స్థితిని ఇస్తే తమిళానికి ద్రోహం చేసినట్టుకాదా?

ఈ సందర్భంలో శ్రీ అన్నాదురై ప్రశ్నించి కలిగించినదేమ ద్రవిడస్తాన్‌లో ఇంగ్లీషు కామన్ భాషనూ, తమిళం ప్రాంతీయ భాషనూ వుంటుందన్నారు. శ్రీ అన్నాదురై పిలిచే భాషలైన ఇంగ్లీషు పిల్లలు ఆడేటి కంటిన్ను ఎలాంటి హిందీపిల్లలు తమిళభాషను కలిగివుండడం తప్ప తక్కిన విద్యా యాన్నికలుగజేస్తున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

హిందీతోపాటు తమిళం ప్రాంతీయ భాషలను కూడా సమాన స్థితిని కల్పించాలనే కాంగ్రెస్ వాంఛిస్తున్నదనీ అన్ని ప్రాంతీయ భాషలకూ సమాన స్థితి వస్తుందని కల్పించిందనీ అన్నారు

దేవనాగరి లిపిలో తమిళ భాషకు కూడా వాడాలని వత్తిడితేమని శ్రీ సుబ్రహ్మణ్యం వల్ల వారికి హామీ ఇచ్చారు. అన్ని భాషలకు ఒకే లిపివుండాలన్న సమస్యపైన తన అభిప్రాయం ఆడిగితే ఏక లిపిగా రోమన్ లిపివుండడానికి తాను సుముఖుణ్నని ఆయన అన్నారు ప్రత్యేక ద్రవిడస్తాన్ ఆందోళనను విరమించి ద్రారిద్ర్యం, ఆర్థిక అసమానతలు లేని ఒక సమసమాజ నిర్మాణానికి పాటుపడుతున్న కృషిలో పాల్గొనమని ద్రవిడ మున్నేట్రి కజగానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

### లక్ష్య సాధనకు దృఢ నిర్ణయం

ప్రత్యేక ద్రవిడస్తాన్ ఏర్పాటు అనే లక్ష్యాన్ని సాధించాలని ద్రవిడ మున్నేట్రి కజగం పార్టీ దృఢంగా నిర్ణయించుకొని వున్నదని ఇందు కేమి తం ఎటువంటి త్యాగాన్నైనా చేయడానికి సిద్ధంగా వున్నదని ద్రవిడ మున్నేట్రి కజగం నాయకుడు శ్రీ సి. అన్నాదురై అన్నారు.

ఎన్నికలలో గెలవడానికే ద్రవిడస్తాన్ ఆందోళనను దవిడమున్నేట్రి కజగం లేవదీసిందని ఎవరైనా భావిస్తూ వుంటే వారు పొరపాటు పడినట్టే కాగలదన్నారు. నిజయం చేకూరే వరకూ ద్రవిడస్తాన్ ఉద్యమాన్ని కొనసాగించి తీరతామన్నారు. ఈ లక్ష్య సాధనకు అంతర్యుద్ధాన్ని ఒక మార్గంగా ఉపయోగించుకోవాలని ద్రవిడ మున్నేట్రి కజగం తలపోయడం లేదని స్పష్టీకరించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

### శ్రీ జి. యస్. రెడ్డిచే ప్రారంభోత్సవం

నల్గొండ, నవంబరు 14

నకిరేకల్‌లో యీనెల 4 న జిలా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. యస్. రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి శంకుస్థాపనోత్సవం చేశారు.

జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ తులసీదాస్ యీ సభకు అధ్యక్షత వహించారు.

ఆరోగ్య కేంద్రం కిన్నీనరు శ్రీ కె పుల్లయ్య తంగిరెడ్డి యీ భవన నిర్మాణానికి అయిన కృషిని వివరించారు.

అదేరోజున ఎక్సిక్యూటివ్ ఇంజనీరు శ్రీ యల్లా రాయుడు నల్గొండ-తదితరులు కొత్తకు ప్రారంభోత్సవం చేశారు.

# చిన్నచిన్న పొరుపులకు కూడా తావివ్వరాదు

:(o):

## అమెరికా, ఇండియా సంబంధాలపై ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

లాస్‌ఏంజెలెస్, నవంబరు 14

ఇండియా అమెరికాల మధ్య ఎలాంటి సమస్యలున్నా, ఈ రెండు దేశాలమధ్య ఎలాంటి పొరుపులకు కూడా తావివ్వరాదని అని శ్రీ నెహ్రూ గురువారం విలేకరులతో మాటాడుతూ అన్నారు.

ఈ రెండు దేశాలమధ్య ఎలాంటి పొరుపులు ఉన్నా వాటిని ఆయన నిర్లక్ష్యం చేశారు.

కెన్నెడీతో జరిపిన సంభాషణల వల్ల విశేష ప్రయోజనం వాటిల్లిందని భారత దేశం నుంచి వెలువడిన వార్తలపై వాటి చేయనని విలేకరులు కోరగా, బహుశా యీ వార్తలు ఇక్కడి భారత విలేకరుల అభిప్రాయాలకు ప్రతిబింబం కావచ్చునన్నారు

అమెరికా భారత దేశాలమధ్య ప్రత్యక్షంగా ఎనమస్యలు లేకపోయినా ప్రపంచ సమస్యపై ఒకరినొకరు అర్థంచేసుకోవటం జరిగిందన్నారు

తమ ఇద్దరికీ అమెరికా సందర్శించిన విమర్శకు యీ ఉభయ దేశాలమధ్య సంబంధాలపై కొంతమేరకు ప్రభావం చూపించిందని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ రెండు దేశాలమధ్య వివాదానికి అవకాశం లేదనీ భారతదేశం తటస్థంగా అమెరికా రాజకీయాలకు దాసోహం అనకుండా ఉన్నదనీ అగౌరవకూడా యీ మిత్రత్వానికి దోహదం చేస్తున్నదనీ అన్నారు శ్రీ నెహ్రూ. అవసరమైనప్పుడు కోపతాపాలుకలిగినా అదంతా తాత్కాలికమేనన్నారు

అమెరికా అంతరంగిక వ్యవహారాలపై అభిప్రాయం వెలిబుచ్చటం తమ అభిమతం కాని ఏదైనప్పటికీ కెన్నెడీపరిపాలనను భారతీయులు, అనియా ప్రజలు హర్షిస్తున్నారనీ మరో ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

రష్యాకన్న భారతదేశం అమెరికాను ఎక్కువగా ప్రేమిస్తుందనడానికి కారణ మేమిటని ఒక విలేకరి ప్రశ్నించగా దానికి కారణమేమిటో తనకు తెలియదనీ బహుశా వార్తలను ప్రచురించడంలో కలిగిన లోపాలు దానికి కారణం కావచ్చునన్నారు సహజగా విలేకరులు కొన్ని వాక్యాలకు విశేషప్రాముఖ్యమిస్తుంటారు వ దర్భం గమనించకుండా ఆవాక్యాలకు ప్రాముఖ్యం ఇవ్వడం వల్ల విపరీత అభిప్రాయం కలిగవచ్చు. క్లిష్ట సమస్యలు ఇతర దేశాల మాదిరిగానే భారతీయులు కూడా అతిమేలుకువగా ఉంటారు. అందువలనే, ఏదేశాన్ని కఠినంగా విమర్శించడం ఆదేశ విధానాలలో ఏకీభవించకపోయినా కఠినంగా విమర్శించే అలవాటు లేదన్నారు శ్రీ నెహ్రూ "ఏదైనా ఒక సమస్య ఎదురైనప్పుడు మేం చెప్పదలచుకొన్నదేదో చెప్పుతాము అవతలవారి సమాధానముతో ఒప్పించటానికి ప్రయత్నిస్తాము అంతేకాని ఆదేశానికి కోపతాపాలు తెప్పించే ప్రయత్నం చేయము"

### కమ్యూనిజం మాఅభిమతంకాదు

భారత దేశం ప్రజాస్వామ్య పద్ధతులు నడుస్తున్నది. "మేము కమ్యూనిస్టులం కాము ఇండియాలో కమ్యూనిజాన్ని ఎగుమతి పెట్టడం మా అభిమతంకాదు" అని శ్రీ నెహ్రూ అన్నారు

"ప్ర

# క్రీడాభూమి

## పరుగులకోసం భారత ఆటగాళ్ల ప్రాకులాట

### మూడవరోజు స్కోర్ 4 వికెట్ల నష్టానికి 255: బ్యాటింగ్‌లో బోర్డే, దురానీల ప్రతిభ

బొంబాయి, నవంబరు 14

8 వికెట్ల నష్టానికి 500 పరుగులు సాధించి అడిక్లేర్ చేసిన ఇంగ్లండ్ జట్టుకు వ్యతిరేకంగా భారత ఆటగాళ్ళు నేడు మొదటి టెస్ట్ మూడవ రోజున ఎంతో శ్రమపడి ఆట ముగిసే సమయానికి 4 వికెట్ల నష్టానికి 255 పరుగులు సాధించారు.

ఆట చివరకు వస్తున్న సమయానికి ఆల్‌రౌండర్ చందూబోర్డే, ఎడమచేతి ఆటగాడు దురానీ రంగంలోకి ప్రవేశించి 85 నిమిషాలలో 32 పరుగులు సాధించి భారత ఆటగాళ్ళ బ్యాటింగ్ ప్రతిభను ప్రదర్శించడమేకాక అంతకు ముందు ఆడిన స్కిప్పర్ కంట్రాక్టర్ మంజ్రేకర్, కె సింహ, మిల్ఖాసింగ్ దృఢ నిర్ణయం లేని కారణంగానే వృథాకాలయాపన చేశారని ఆరోపణ చేశారు. ఆట ముగిసే సమయానికి ఈ బదన వికెట్ జంట చెక్కుచెదరకుండా ఉన్నది.

ప్రత్యర్థుల అంత భారీస్కోర్ చేసి ఉన్నప్పుడు భారత ఆటగాళ్ళు బ్యాటింగ్‌లో ఆడే చక్కని తీరుకోసం ఉత్సాహపడకూడదు. అయితే ఏ దశలో ఆటగాళ్ల దాడి జరుగుతుందో చేసేందుకు భారత బ్యాట్స్‌మన్ కొంత చేయవిడిచి ఆడగలిగారు.

ఇప్పుడు ఇండియా మొదటి లక్ష్యం 301 పరుగులను సాధించి పాలో ఆన్ నుండి తప్పించుకోవటం కొమ్మిది మంది ప్రతిభావంతులైన బ్యాట్స్‌మెన్ ఉన్నందున భారతజట్టుకు ఇదేం పనికార్యంకాదు. అయితే వారి స్కోరింగ్ సత్తాగురించి పరిశీలిస్తున్నందున ఈనాడు ఆట ముగిసే సమయానికి వారింకా 46 పరుగులు వెనుకబడి ఉన్నారు. ఏదైనా ఇంకా రెండు రోజుల ఆట మిగిలి ఉన్నందున బహుశా ఈ ఆట డ్రామే కావచ్చు.

మొన్న ఆట ముగిసే సమయానికి భారత కెప్టెన్ స్కిప్పర్ కంట్రాక్టర్ మంజ్రేకర్ నేటిదినం బాటింగ్ ఆరంభించినప్పుడు ఉన్నిన టికి 75 నిమిషాలలో 32 పరుగులు మాత్రమే సాధించాడు.

ఇంతకు తరువాతనుండ లండన్ రోజున ఆడుతున్నంతసేపు విక్ట్ మీదగల కైసింహా నేడు తన ఆటగాళ్ళకు బాగా ఆడిన తర్వాత రంగంలోకి ఇచ్చి వచ్చేందాడు వారు కూడా బాగా ఆడుతూ కొన్ని పరుగులు ఎడుకొంటారు కాని వారు పరుగులేకుండానే ఆడాలని తర్వాతకాలం వారు సహజమైన ఆట ప్రదర్శించలేదు అయితే వెంటనే మంజ్రేకర్ రెగ్స్‌సన్ లాంగ్ బ్యాట్ దెబ్బకు పడిపోయాడు మంజ్రేకర్ 6 బౌండ్రీలు కొట్టి మొత్తం 68 పరుగులు సాధించాడు.

